నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | డిసెంబర్ 14, 2024 | www.navatelangana.com



సుదర్శన్ మృతికి నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన రాపోలు సుదర్శన్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

- చండూరులో మరో సైబర్ మోసం
- ఖాతా నుంచి రూ.2లక్షలు స్వాహా



నవతెలంగాణ - చండూరు

సైబర్ నేరాలు రోజు రోజుకు రెచ్చిపోతున్నారు. దీంతో బాధితులు మోసపోతున్నారు.ఆ ఉచ్చులో పడి అమాయకులతో పాటు అవగాహన ఉన్నవారు రెప్పపాటులో మోసపోతున్నారు. గతంలో ఒకరి ఖాతా నుంచి రూ. లక్ష కొట్టేసిన ఘటన మరువక ముందే తాజాగా మరొక ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మున్సిపల్ కేంద్రానికి చెందిన ఓ వ్యాపారస్తునికి గత శనివారం క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్స్ జమ అవుతాయని బ్యాంకు లోగోతో కూడిన ఓ లింక్ వచ్చింది. దానిని ఓపెన్ చేయడానికి సంశయించిన అతను క్రెడిట్ కార్డుకి సంబంధించిన బ్యాంకు ఉద్యోగిని లింక్ ఓపెన్ చేయవచ్చా అని సంప్రదించాడు. బ్యాంకు లోగో ఉండటంతో సదరు బ్యాంకు ఉద్యోగి కూడా నిజమే అయ్యివుండోచ్చనే నమ్మకంతో సరే అని చెప్పాడు. లింక్ ఓపెన్ చేసి వారు అడిగిన వివరాలు నమోదు చేసాడు. కొద్దిసేపటికే వ్యాపారస్తుని క్రెడిట్ కార్డు, ఖాతా నుండి రెండు సార్లు 46వేలు, మరో రెండు సార్లు రూ. 48వేల చొప్పున మొత్తం రూ.2లక్షలా 20వేలు డెబిట్ అయ్యినట్లు మెసేజ్ రావటంతో మోసపోయానని గమనించి బ్యాంకుకు వెళ్లి ఖాతాను బ్లాక్ చేయించారు. అనంతరం సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపారు. ఏమైనప్పటికి వాట్సాప్ లో వచ్చే రకరకాల లింక్‌ల నుంచి, బ్యాంకు పేరు, లోగోతో కేవైసీ నమోదు చేసుకోవాలని వచ్చే లింక్‌లతో జాగ్రత్తగా ఉండాలని లేకపోతే సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకోవాల్సి వస్తుందన్ని పోలీసులుహెచ్చరిస్తున్నారు.

సైబర్ నేరగాలపై అప్రమత్త అవసరం
స్థానిక ఎస్సై నర్సింగ్. వెంకన్న



సైబర్ నేరగాలపై అప్రమత్తం ఎంతైనా అవసరముంది. సైబర్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రజలు దీన్ని నమ్మి మోసపోవద్దు. సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్, మత్తు మందు, గుట్కాలకు అలవాటు పడి యువత మోసపోవద్దని ఇప్పటికే పలు గ్రామాల్లో సీఐ వెంకట్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.ఈ అవగాహన లో సైబర్ మోసగాళ్ల వల్ల ఫోన్ కాల్స్ చూసి రిసీవ్ చేసుకోవాలని, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డు ఓటీపీ వివరాలు ఇతరులకు చెప్పవద్దని అవగాహన కల్పిస్తున్నాం. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలి. చండూర్‌లో సైబర్ నేరగాళ్లతో రెండు లక్షలు మోసపోయిన విషయంపై వివరణ అడగగా.. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

వర్మీ కంపోస్టు తయారీకి కృషి చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- డంపింగ్‌యార్డు పరిశీలన



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

డంపింగ్ యార్డుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మీ కంపోస్టు తయారీకి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలన్నారు. శుక్రవారం నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని చందనపల్లిలో ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు వర్మి కంపోస్టు తయారీపై దృష్టి సారించాలని చెప్పారు. డంపింగ్ యార్డు ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న స్థలంలో స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. స్లాటర్ హౌస్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులకు తెలిపారు. అనంతరం కలెక్టర్ శేషమ్మ గూడలో ఉన్న సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు .

రైతు చేతులకు బేడీలు వేయడం దారుణం

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

లగచర్ల దాడి ఘటనలో సంగారెడ్డి జైల్లో ఉన్న రైతు హీర్యా నాయక్‌కు చాతినొప్పి వచ్చిన రైతుకు బేడీ వేయడం దారణమని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల చేతికి బేడీలేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ఈ రకమైన చర్యలను రైతులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. అనారోగ్యంతో ఉన్న రైతును అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లకుండా బేడీలువేసి పోలీస్ వాహనంలో తీసుకెళ్లడంతో రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతున్నదన్నారు. ఈ ఘటనకు కారణమైన అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురి కావాల్సిన అవసరం ఉంటుందని హెచ్చరించారు.

.**దామరచర్ల :** లగచర్లలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రైతుల ను కరుడుగట్టిన ఖైదీల లాగా బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లగచర్లలో అధికారులపై దాడి చేశారనే పేరుతో రెస్ట్ అరెస్టైన గిరిజన, దళిత,పేద రైతులను సంగారెడ్డి జైల్లో సైతం చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు గిరిజన రైతు హీర్యా నాయక్ సంఘటనే నిదర్శనమని ఆరోపించారు. కింది స్థాయి అధికారులే రైతుకు బేడీలు వేశారని అందులో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదనే సాకుచూపి తప్పించుకోవాలని చూస్తున్నదని పేర్కొన్నారు. లగచర్ల భూ ఉద్యమంలో గిరిజన, దళిత,పేద రైతులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని, సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుండి తక్షణం విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు.



డెయిరీ ఫామ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పులిపర్తి నారాయణ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నారాయణ స్వామి డెయిరీ ఫామ్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూజా కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, కౌన్సిలర్ గాజుల సుకన్య, కందాల భిక్షం రెడ్డి, నాయకులు వేమవరపు నర్సింహులు, కందాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే బాలికలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలగడప గ్రామంలో నూతనంగా రూ.3.25కోట్లతో నిర్మించనున్న కస్తూర్బాగాంధీ పాఠశాల భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థినిలకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్ కళాశాల భవన నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పేద, మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన వసతులతో కూడిన విద్యను అందించేందుకు కస్తూర్బా, మోడల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 40శాతం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి వారికి అండగా ఉందన్నారు. ఆడబిడ్డ చదువు కేవలం ఒక ఇంటికి మాత్రమే కాదని, మొత్తం సమాజంపై ప్రభావితం చేస్తుందన్నారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం వరకు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బాలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులే



నవతెలంగాన-చిట్యాల

నిరంతరం ప్రజల కోసం పని చేసే వారు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో శుక్రవారం నాడు ఆ గ్రామ మాజీ సర్పంచ్ నాగిళ్ళ యాదయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) మండల నాయకుడిగా, ప్రజా నాట్య మండలి కళాకారుడిగా ప్రజల్లో చైతన్యం కలిగించే కళా ప్రదర్శనలు ఇచ్చిన నాగిళ్ళ యాదయ్య సేవలు మరువలేనివని కొనియాడారు.పేద కుటుంబానికి చెందిన యాదయ్య చిన్న వయసులోనే గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించి అందరి మన్ననలు పొందారని అన్నారు. యాదయ్య ఆశయ సాధన కోసం ప్రతి పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మెంబర్ చొప్పరి మల్లేశం, మండల నాయకులు జిట్ట స్వామి, పాలమాకుల అర్జున్, గుండాల యాదయ్య, రుద్రవరం మహేష్, బొబ్బిలి వెంకట్ రెడ్డి, పోతులూరి, లింగయ్య, సుగుణమ్మ, ప్రమీల, మహేందర్, రాములు, గోకుల వెంకట్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ -క్లాక్‌టవర్



ఇందిరమ్మ ఇండ్లు సర్వే రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించి నిరుపేదలను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యండి సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇండ్లు ఇస్తామని మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇండ్ల దగ్గరే ఉండి అధికారులు ఎప్పుడు వస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. సర్వేకు అధికారులు వచ్చినప్పటికీ నెట్‌వర్క్ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన్ కార్డు లేనివారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డునే ఆధారం చేసి లబ్దిదారుడిగా ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మదండెంపల్లి సరోజ, గాదె నర్సింహా, కోట్ల అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మెప్మా ఆర్పీల అరెస్టు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

చలో హైసదరాబాద్ తలపెట్టిన మెప్మా రిసోర్స్ పర్సన్ల సమ్మెకు వెళ్లకుండా ఆర్పీలను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆర్పీలు మాట్లాడుతూ ఎనిమిది నెలల నుండి జీతాలు అందడం లేదన్నారు. చాలీచాలని వేతనాలతో చాలి బతుకుతున్నామని ,కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో ఆర్పీలు అనంతలక్ష్మి ,వరలక్ష్మి , రేణుక , రమణమ్మ , సింధు , లావణ్య , విశాలాక్షి , నాగమణి ఉన్నారు.

చలో అసెంబ్లీ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ లోని అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల16 న జరిగే చలో అసెంబ్లీ ని విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బివి.చారి పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన పివైఎల్ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో నిరుద్యోగ సమస్య రోజు రోజు కు తీవ్రతరం అవుతున్నదని, నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని అన్నారు. కార్యక్రమం పి.వై.ఎల్ నాయకులు బందారు వెంకన్న, పిట్టల అనిల్, సి.ఎచ్ సైదులు, వీరంజనేయులు, బి.సతీష్ పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ -క్లాక్‌టవర్

జాతీయ, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీల ఆదేశాల మేరకు ఈ నెల 14 న నల్గొండ జిల్లా కోర్టు సముదాయంలో ఉన్న న్యాయ సేవాసదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి డి వి ఆర్ తేజో కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. 14 న ఉదయం 10 గంటలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభిస్తారని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ఖచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేరపూరిత ఆలోచన విధానంతో అశాంతి

- ప్రెస్‌అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ



నవతెలంగాణ-మిర్యాలగూడ

అభివృద్ధి చెందిన దేశాలని చెప్పుకుంటున్న అగ్రరాజ్యాలలో నేర పూరిత ఆలోచన విధానం నానాటికి పెరిగిపోవడంతో అనేక అలజడులకు అశాంతులకు కారణమవుతుందని మాజీ ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని లోటస్ హై స్కూల్ లో అల్లం కిరణ్ 17వ వర్ధంతిని అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ మెదడులో రక్త ప్రసన్న వ్యవస్థ గురించి తెలుసుకోవడం ద్వారా మానవాభివృద్ధి జరుగుతుందని అల్లం కిరణ్ ఆశించాడని, కానీ అల్లం కిరణ్ సంకల్పం నెరవేరకముందే అగ్రరాజ్యం అతని ఆశయాలను ఆర్పేసిందన్నారు. తదనంతరం అల్లం రాజయ్య మాట్లాడుతూ అల్లం కిరణ్ ఎంచుకున్న మార్గం శాస్త్రీయ విద్యా విధానమని, ఉత్పత్తిలో మార్పు తీసుకురానంత వరకు ఆ ఉత్పత్తి సమాజానికి ఉపయోగపడునంత వరకు సామాజిక అభివృద్ధి చెందదని కిరణ్ నమ్మేవాడని అన్నారు. తదనంతరం టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు మెమొంటోలు మెడల్స్ బహూకరించారు. శనివారం మహబూబ్ నగర్లో సమూహ రైటర్స్ సెక్యులర్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కరపత్రాన్ని అల్లం రాజయ్య అల్లం నారాయణతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లం శోభారాణి, సీనియర్ జర్నలిస్టు పున్నా కృష్ణమూర్తి కవి రచయిత మోహన్ ఋషి, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, సీనియర్ సైంటిస్టు మర్రి మనోహర్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కొండల్ రెడ్డి,విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మట్టి మనిషి వేనే పల్లి పాండురంగారావు, లోటస్ హై స్కూల్ కరస్పాండెంట్ చైర్మన్ వరప్రసాద్, శ్యాంసుందర్ రెడ్డి, ఉదయ, డాక్టర్ సాహితీ, బీసం రామయ్య పాల్గొన్నారు.

మానవత్వం లేని రేవంత్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయ్

- ఆశాకార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఆడబిడ్డలను అవమానిస్తూ ,దాడులు చేస్తూ, ఆశా కార్యకర్తలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన దాడికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదదని మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో పోలీస్ లు చేసిన దాడిలో గాయపడ్డ మోత్కూర్ కు చెందిన ఆశా కార్యకర్త రహీంబి నల్లగొండలోని పీవీటి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం వారు పరామర్శించారు. ఆర్థిక సాయం అందించి, భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని ఆశాలు హైదరాబాద్‌కు వెళ్తే పోలీసులు మహిళలని కూడా చూడకుండా కర్కసంగా వ్యవహించారన్నారు. వారి వెంట కంచర్ల కృష్ణా రెడ్డి, దేవేందర్, పలువురు ఆశ కార్యకర్తలు ఉన్నారు.



అతివేగం ప్రమాదకరం :ఎస్ఐ

నవతెలంగాణ-చింతపల్లి

అతివేగం ప్రమాదకరమని స్థానిక ఎస్సై బి.యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రధాన కూడలిలో ప్రమాదాల నివారించడానికి వేగ నియంత్రణ దిక్సూచికలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి, కురుమేడు, మాల్, నసర్లపల్లిలో వేగ నియంత్రణ సూచికలను స్పాన్సర్లు అందజేశారని తెలిపారు. కురుమేడులో కాంగ్రెస్ యువజన నాయకులు చిక్కొండ సాయిరాం ఆధ్వర్యంలో నియంత్రణ సూచికలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేగ నియంత్రణ సూచికలు వాహనాలను అతివేగంగా రాకుండా ప్రధాన కూడలిలో రోడ్డు దాటుతున్న వాహనదారులకు, ప్రయాణికులకు, పాదచారులకు ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. ఆయన వెంట చిక్కన్న సాయిరాం, హోంగార్డు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-దామరచర్ల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్.కె కరిమునిషా, సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్‌లు దామరచర్ల లోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు, వేతనాలు, గుడ్ల బిల్లులు, వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు అందించాలని అన్నారు. ప్రకటించిన విధంగా గౌరవ వేతనాన్ని రూ.10వేలు వెంటనే అమలుపరిచి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్మికులకు బీమా పథకం అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా కాటన్ దుస్తులు ఇవ్వాలని కోరారు. ఈ నెల 16 , 17 తేదీలలో 48 గంటల పాటు నల్లగొండ కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను మధ్యాహ్న భోజన కార్మికులందరూ పెద్ద ఎత్తున వచ్చి ధర్నాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్లాల లక్ష్మమ్మ , పి శాంతమ్మ, ఎస్.కె ముఖ్య, బుజ్జమ్మ ,తదితరులు పాల్గొన్నారు.





ఎన్‌ఎస్‌ఎఫ్ భూముల్లో అక్రమ మట్టి తరలింపును అరికట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని అవంతీపురంలోగల నిజాం షుగర్ ఫ్యాక్టరీ(ఎన్ఎస్ఎఫ్) భూముల్లో అక్రమ మట్టిని తరలింపును అడ్డుకోని వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ఎఫ్ వీఆర్ఎస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్, హౌసింగ్ సొసైటీ నాయకులు కోరారు. శుక్రవారం వారు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను తమకు ఇండ్ల ప్లాట్లు ఇవ్వడంపై హైకోర్టులో కేసు నడుస్తుందని, భూములు అన్యాక్రాంతం కాకుండా స్టే ఇచ్చిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఎన్ఎస్ఎఫ్ భూముల్లో మట్టి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మోహన్‌రావు, రాములు, సంక్రంనాయక్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వభూమిని ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు

- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వభూములను ఆక్రమించినా, క్రయ విక్రయం చేపట్టినా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణ శివారులోగల సర్వే నెం. 60,61 లో 12ఎకరాలు 14గుంటలు సీలింగ్ ల్యాండ్ ఉందని, 1978లో మంది రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు ఇచ్చినట్టు తెలిపారు. ఆ భూమిని అమ్మకాలు కొనుగోలు చేయకూడదన్నారు. ప్రస్తుతం ఎకరం 18గుంటలు ఖాళీ భూమిని గుర్తించినట్టు తెలిపారు. భూమిని ఎవరు ఆక్రమించకుండా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో బోర్డు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సర్వేలో తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖాద్రిలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర ఫ్లైఓవర్ ఎదుట ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్ర ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, పద్మశాలీలు హాజరై లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు, త్యాగాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకుస్థాపన సంఘ అధ్యక్షులు మిట్ట కోళ్ల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కూడా వీరయ్య, గంజి శ్రీనివాస్ తలిసేటి, ప్రధాన కార్యదర్శి ఏలే ప్రభాకర్, సహాయ కార్యదర్శి పరకాల శ్రీనివాస్, కేత వెంకటేష్, దేవరశెట్టి రమణ, గుర్రం నాగేష్, చందా హేమలత, సతీష్, మిట్టగోల ఉపేందర్, మిట్టగోల రవి, రెబ్బ రాము, చందా హేమలత, వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి శ్రీను, కేతం రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం



నవతెలంగాణ-కోదాడటౌన్

తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇటీవల పట్టణంలోని 22 వార్డులో ప్రమాదవశాత్తు రెండు ఇండ్లలో జరిగిన అగ్ని ప్రమాదాల్లో స్థానికులు ఇచ్చిన సమాచారానికి వెంటనే స్పందించి ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా చాకచక్యంగా వ్యవహరించి మరింతగా నష్టం జరగకుండా బాధితులకు అండగా నిలుస్తూ తమ సేవలను అందించినందుకు గాను అదేవిధంగా ఇటీవల వచ్చిన వరదల్లో చిక్కుకున్న ఎంతోమందిని కాపాడినందుకుగాను శుక్రవారం బాలాజీ నగర్‌లోని ఫైర్‌స్టేషన్ కార్యాలయంలో అగ్నిమాపక సిబ్బందిని నాయకులు అందరూ కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, వీరబాబు,విజయ్ కుమార్, సురేందర్ రెడ్డి,మహేష్, వెంకటేశ్వర్లు, మట్టయ్య, రవి పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ప్రజల ప్రాణాలను మంటగలిపే, రైతుల పంట పొలాలను బీడు భూములుగా మార్చే ఎస్ఎంకే ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వెంటనే ఆపి, కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మోతె మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎస్ఎంకే ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని, దాని నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ మోతె మండలం రావి పహాడ్ గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర ఆత్మకూర్ ఎస్ మండలం కోట పహాడ్, శెట్టిగూడెం గ్రామాలలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టు పక్కన గ్రామాలైన శెట్టిగూడెం, సర్వారం, కూడలి, కోట పహాడ్, అప్పన్న గూడెం, బురకచర్ల గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టు పక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల



ఆరోగ్యం పై ఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇథనాల్ కంపెనీ వల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 12 కిలోమీటర్ల మేర మనుషులు నివాసం ఉండే పరిస్థితి లేదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని. దీంతో బంగారం పండే పంట భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్‌లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు బలయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు మీదికి వచ్చి ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ప్రజలు రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో ప్రజలు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీను, గుగులోతు కృష్ణ నాయక్, కొండ భాస్కర్, సోమగాని మల్లయ్య, నాయకులు వెలుగు మధు చేగువేరా, ఎర్రబోయిన మల్సూర్, కోడి లింగయ్య, బానోత్ రమేష్, ములుకూరి మణెమ్మ, పొడపంగి ఈదయ్య, కొప్పు వెంకన్న, దాసరి వెంకన్న, వెలుగు కృష్ణ, పగిళ్ల సంగయ్య, ములకలపల్లి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే మందుల సామెల్

నవతెలంగాణ-నూతనకల్

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవన నిర్మాణానికి భూమిని దానంగా ఇచ్చిన స్థానిక మాజీ సర్పంచ్ చిదుముల్ల బాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా అభినందించారు. స్థల దాత మనవడు మాధవరెడ్డిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం కోటి రూపాయలతో వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా రైతులకు రుణాలతో పాటు ఎరువులు విత్తనాలను సబ్సిడీ ధరలకే అందించి రైతుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని సొసైటీ సిబ్బందికి సూచించారు. జూనియర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కృషి,,, మండల కేంద్రంలో ఉన్నత విద్యా లో వెరకబడి ఉన్నందున బడుగు బలహీన పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వ్యాసముత్తారెడ్డి కోరగా తమ గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన మండల విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్



కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాశాలకు సరిపోను స్థలం కూడా ఉన్నదని ప్రజలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పిల్లనిర్మానం చేపట్టనున్నట్లు తెలిపారు... ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డిసిసిబి సభ్యులు గుడిపాటి సైదులు పిఎస్సి చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి ,ఎంపీడీవో సునీత, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా సీనియర్ ఇన్స్పెక్టర్ బడేసాబ్ పి ఎ సి ఎస్, సి ఈ ఓ సంపేట వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి యువజన మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ నాయకులు కట్ట మల్లారెడ్డి చురకంటి చంద్రారెడ్డి గోరుగంటి రామకృష్ణారావు పగిళ్ల అశోక రెడ్డి, పాల్వాయి నాగరాజు దరిపెల్లి వీరన్న కళ్లెం కృష్ణారెడ్డి, ఇరుగు కిరణ్ బద్రి పాల్గొన్నారు.

రైస్ మిల్లుల ద్వారా బూడిద రాకుండా చూడాలి

- మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని రైసు మిల్లుల ద్వారా బూడద రాకుండా చూడాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డికి విన్నపంపోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చికూరి లీలావతి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలోని అన్ని రైస్ మిల్లుల నుండి బూడిద రాకుండా చూడాలని ప్రధానంగా మిర్యాలగూడ రోడ్డు నుండి గోపాలపురం వెళ్లే రహదారిలో ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని ద్విచక్ర వాహనాలపై ట్రాక్టర్ల పై ఆటోలపై వెళ్లే వారి కళ్ళల్లో బూడిద పడుతుందన్నారు అంతే కాకుండా ఇదే రోడ్లో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థులు కూడా ఈ బూడిదతో ఇబ్బంది పడుతున్నారని తినే ఆహారంలోనూ తాగే నీటిలోనూ బూడిద పడుతుందని ఆమె తెలిపారు మున్సిపల్ పాలకవర్గం స్పందించి వెంటనే ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని రైస్ మిల్లుల యాజమాన్యాలతో చర్చించి బూడిద రాకుండా ఆపాలని కోరారు. రోడ్డుపై బూడిద పడుతుండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్

ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో నెట్టే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం ఇండ్లు ఇస్తామని మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు ఇండ్ల దగ్గరే ఉండి అధికారులు ఎప్పుడు ఇస్తారు అని ఎదురుచూస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డులు లేని వారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డులు లేనివారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డునే ఆధారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల లక్ష్మీనరసమ్మ, కొప్పుల నాగమ్మ, షేక్ ఖాసీం, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, మాడూరి నరసింహాచారి, సిద్ధిల వెంకటయ్య, నెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గాయత్రి భవన నిర్మాణానికి దాతలు సహకరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో గాయత్రి భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని అదేవిధంగా పట్టణంలో ఉన్న దాతలు సహకరించాలని బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ నారపరాజు వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కనకదుర్గమ్మ దేవాలయంలో 2025 సంవత్సరం బ్రాహ్మణ సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం ఉపాధ్యక్షులు ముడుంబా దామోదరాచార్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన పేద బ్రాహ్మణులకు వర్తింపజేయాలన్నారు. బ్రాహ్మణుల సమస్యలను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతామన్నారు. అనంతరం స్థానిక టీచర్స్ కాలనీలో ఉన్న జ్ఞాన సరస్వతి దేవాలయంలో ధనుర్మాస కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ధూళిపాల రామకృష్ణ, కోశాధికారి శ్యాంసుందర్, దేవాలయ అర్చకులు నరగిరి నాధుని రంగ భట్టాచార్యులు బాచి మంచి వెంకటేశ్వర శర్మ ఎం వెంకటేశ్వరరావు జ్ఞాన సరస్వతి దేవాలయం చైర్మెన్ పురుషోత్తమ శర్మ కైశైలజ గుడిపాటి అనిల్ రాధిక చంద్రకళ చిట్యాల భవాని గుత్తికొండ జానకి భారతమ్మ రమాదేవి పాల్గొన్నారు.

పందెం కోళ్లకి.. మస్త్ గిరాకీ

- రూ.5వేలు పలుకుతున్న పందెం కోడి పుంజు
- సంక్రాంతి పండగకు రెడీ అవుతున్న పందెం పుంజులు



నవతెలంగాణ-కోదాడరూరల్

సంక్రాంతి పండుగ వచ్చింది అంటే పందెం కోళ్లకు గిరాకీ మస్తుగా ఉంటుంది. దీంతో కొంతమంది రైతులు పందెం కోళ్లను, జాతి పెట్టలను వ్యాపారంగా చేసుకుని పెంచుతున్నారు. రాష్ట్ర సరిహద్దు కావడంతో అనేకమంది ఆంధ్ర నుండి వచ్చి పందెం కోళ్లను కొనుక్కుని వెళుతుంటారు. దీంతో పందెం కోళ్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. దీనిని వ్యాపారంగా చేసుకుని కొంతమంది రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన పూర్ణ తనకున్న కొంత స్థలంల రేకుల షెడ్లను ఏర్పాటు చేసుకొని పందెం కోళ్లను, పెట్టాలను పెంచుతున్నారు. పెరిగిన పందెం కోడిపుంజులను 5000, పొదిగిన పెట్టలను 5000 రూపాయలు వరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. మొదటగా విజయవాడలో ఉంటున్న తన స్నేహితుడు వద్ద నడి 25 వేల రూపాయలతో 15 పందెం కోళ్లను తీసుకొచ్చినట్టు తెలిపాడు. కొన్ని నెలల తర్వాత అవి 75 పైగా కోళ్లు కావడంతో వాటిలో కొన్ని వాటిని అమ్మడంతో 50 వేల రూపాయలు వచ్చినట్లు తెలిపాడు. మొదట్లో కుక్కలు పిల్లలు కోళ్లను తిని అనేక నష్టం కలిగించాయని తెలిపాడు. వాటి రక్షణ కోసం ఇనుప కంచెను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పిల్లలు పుట్టగానే వాటికి వ్యాక్సిన్ వేస్తే 45 రోజులు వరకు ఇలాంటి రోగాలు రావని తెలిపాడు.అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో నుండి ఇళ్లల్లో పెంచుకోవడానికి జాతి కోళ్లు కావాలి అని వస్తున్నారని వారికోసం జాతి కోడి పది పిల్లలు కలిపి 5000 రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలిపాడు. మా కోళ్ల ఫారంలో ఎక్కువగా పొదిగిన కోడి, పది పిల్లలను కొనడానికి అనేకమంది వస్తున్నారని తెలిపాడు. జాతి కోళ్ళు కావడంతో గ్రామస్తులు వీటిని కొనడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

రైతులకు బహుమతులు అభినందనీయం

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

రైతుల కష్టాన్ని గుర్తిస్తూ వారిని మరింతగా ప్రోత్సహించి బహుమతులను అందజేయడం అభినందనీయమని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో కోరమండల్ ఫర్టిలైజర్స్ (గ్రోమోర్) ఎరువుల సంస్థ రైతు సంబరాల పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన డ్రాలో గెలుపొందిన రైతులకు బహుమతులను అందజేసే కార్యక్రమానికి ఆ సంస్థ ఏపీ, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లుతో కలిసి నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కరోనా సమయంలో అన్ని ఉత్పత్తులు ఆగిపోయినా దేశానికి అన్నం పెట్టిన ఘనత రైతులదే అన్నారు. 140 కోట్ల జనాభాకు 320 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు పండించి ఇతర దేశాలకు సైతం పంపించే ఘనత మన రైతులకే దక్కుతుందన్నారు. అవసరం ఉన్న వరకు రసాయనిక ఎరువులు తోపాటు సేంద్రియ ఎరువులను ఉపయోగించి నేల సంరక్షణకు పాటుపడాలన్నారు. కోరమండల్ సంస్థ కేవలం వ్యాపార ధోరణితో కాకుండా రైతులకు ఉపయోగపడే



విధంగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం డ్రాలో గెలుపొందిన విజేతలకు ట్రాక్టర్,బుల్లెట్ బైక్ ను అందజేశారు.చిలుకూరు కు చెందిన రైతు మక్బూల్ పాషా ట్రాక్టర్ గెలుపొందగా పెన్ పహాడ్ మండలం అనంతరం గ్రామానికి చెందిన రైతు రవికుమార్ బుల్లెట్ బైక్ ను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లు, ఏడిఏ ఎల్లయ్య, ఏవో రజని, సీనియర్ మేనేజర్ ప్రసాద్, తిరుమల రెడ్డి డీలర్లు రైతులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి



- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

భక్తిశ్రద్ధలతో స్వాములు చేసే దీక్షలు ఫలించాలని అలాగే అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శబరినగర్‌లో శ్రీధర్మశాస్త్ర అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్వమతాల సారాంశం మానవత్వమేనని పేర్కొన్నారు. సూర్యాపేట సర్వమతాల ఐక్యతకు నిలయమని తెలిపారు.మరింత ఐక్యతను చాటుతూ భవిష్యత్తు తరాలకు ఆదర్శనంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో శ్రీధర్మశాస్త్ర సేవలను ముందుకు కొనసాగించాలన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా స్వామివారికి అన్నప్రసాదాలు అరగింపుచేసిన అనంతరం మాలధారణ స్వాములకు ఆయన వడ్డించారు. అనంతరం ఆయనను పండితులు, నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వేంకట నారాయణ గౌడ్, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు గౌడ్, సుంకరి రమేష్, శ్రీధర్మ శాస్త్ర అన్నదాన సేవా సమితి సభ్యులు ఎర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, మేరెడ్డి ప్రకాష్, గొట్టిపాటి శ్రీకాంత్, చికూరి కృష్ణ, మైలారపు శెట్టి కృష్ణ, చెంచల లక్ష్మణ్, వీరన్న నాయక్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ తనిఖీ

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవ తెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

శుక్రవారం ఆత్మకూరు అంగన్వాడి కేంద్రం-3 ని సీడీపీఓ శ్రీవాణి తనిఖీ చేశారు. ఆత్మకూర్ అంగన్వాడీ-3 సెంటర్‌పై పలు ఆరోపణలు రావడంతో నిన్న సూపర్వైజర్ అన్నపూర్ణ వచ్చి విచారణ చేపట్టి అన్ని వివరాలను సీడీపీఓకు అందించారు. ఆ వివరాలు ఆధారంగా శుక్రవారం శ్రీవాణి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ టీచర్ పద్మ సమయపాలన పాటించకపోవడంపై అదేవిధంగా అంగన్వాడి సరుకులు పక్కదారి పట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం బస్తాలు వేరే రూమ్‌లో దాచవలసిన అవసరం ఏం వచ్చిందని, ఆ బియ్యం గర్భిణీ స్త్రీలకు ఎందుకు వండి పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారానికి ఏడు గుడ్లు ఎందుకు ఇవ్వట్లేదని, వారికి ఇవ్వకుండా మిగిలిన గుడ్లు ఏం చేస్తున్నావని నిలదీశారు. సరుకులన్నీ కరెక్ట్‌గా లెక్క చూపాలని సమయపాలన పాటించాలని లేనియెడల అటెండెన్స్ వేయనని తేల్చి



చెప్పారు. శనివారం అన్ని వివరాలతో పాటు బెనిఫిషర్ రిజిస్టర్ కూడా తీసుకొని సీడీపీఓ ఆఫీసుకు రావాలని ఆదేశించారు. అదనంగా ఉన్న బియ్యం ఏమయ్యాయని విలేకరులు సీడీపీఓని ప్రశ్నించగా ఆ వివరాలు అన్ని రేపు చెప్తానన్నారు. వారి వెంట అడిషనల్ సీడీపీఓ సాయి గీత, సూపర్వైజర్ అన్నపూర్ణ ఉన్నారు.

మోడల్ స్కూళ్లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని మోడల్ స్కూల్ (అనంతారం)ను మండల విద్యాధికారి శాంతయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదులు ఇతర గదులు,తరగతి గదులు పరిసరాలను, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం, వంటి మౌలిక వసతులను నిశితంగా పరిశీలించారు. మరియు ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కిచెన్ గార్డెన్ పెంపకం ను చూసి అభినందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతోపాటు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఏజెన్సీకి సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా ప్రతిరోజు పాఠశాలకు వచ్చేల చర్యలు తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టాలని ప్రిన్సిపల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, పాఠశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాత సిబ్బందినే కొనసాగించాలి

నవతెలంగాణ-మునగాల



ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న పాత సిబ్బందినే యథావిధిగా కొనసాగించాలని సీపీఐ(ఎం) నాయకులు కొక్కిరేణి లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కొక్కిరేణి జయభారత్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజి వద్ద ఎత్తిపోతల రైతుల సమావేశం ఎర్రం వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు వాచ్మెన్‌లను యథావిధిగా కొనసాగించాలని సూచించారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కాలువలు షట్టర్లకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ లిఫ్ట్ చైర్మన్ పోటు లక్ష్మయ్య, రైతులు పోటు వెంకటరామయ్య, పోటు అశోక్ కుమార్, రావులపెంట వెంకన్న, తాళ్లూరి సూర్యం, శణగాని సాంబయ్య, ధరావత్ రవి, వల్లపుదాసు రాజు, రేఖ లింగయ్య పాల్గొన్నారు.

మెప్మాల అరెస్టులను ఖండిస్తున్నాం

- సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ



నవతెలంగాణ-కోదాడరూరల్

తమ సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ వెళుతున్న కోదాడ మున్సిపల్ మెప్మా ఆర్పీలను అక్రమంగా అరెస్టు చేసిన పోలీసు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో పనిచేస్తున్న ఆర్పీలు వారి సమస్యలు పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించడానికి వెళ్తుంటే వారిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడంతో వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్పీలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ పనిబారాన్ని పెంచుతుందని మున్సిపాలిటీలో 35 రకాల పనులు చేస్తూ అదనంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలో ఏ పని వచ్చినా ప్రభుత్వ ఉద్యోగులు చేయనటువంటి పనిని వీరు చేస్తున్నారని తడి చెత్త పొడి చెత్త, వీధి విక్రయాలు, స్వచ్ఛభారత్, నర్సరీ అనేక రకాల పనులు టైమింగ్స్ లేకుండా పనిచేపిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఆర్పిల సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే ప్రభుత్వాన్ని దిగ్బంధం చేస్తామని సీఐటీయూ వారికి అండగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, యూనియన్ అధ్యక్షురాలు ప్రమీల, రాజ్యలక్ష్మి, మమత, సత్య కుమారి, దేవి, దుర్గ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి: డిప్యూటీ సీఈఓ

నవతెలంగాణ-మునగాల



ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు గ్రామ స్థాయిలో కమిటీ సభ్యులకు సహకరించాలని డిప్యూటీ సీఈఓ మండల ప్రత్యేక అధికారి శిరీష కోరారు. శుక్రవారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో అధికారులు విచారణ ప్రారంభిం చినందున గ్రామస్థాయిలో గల కమిటీ సభ్యులు సర్వేకు సహకరించాలని కోరారు. గ్రామాలలో నిరుపేద అనాథ కుటుంబాలు ట్రాన్స్ జెండర్‌లకు గతంలో అగ్ని ప్రమాదం వల్ల గాని ఇంకా ఏ ఇతర కార ణాల వల్ల గాని నివాస గృహాలు కూలిపోయిన వారిని గుర్తించాలని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును విచారణ జరపాలన్నారు. ఎక్కడ కూడా తప్పులకు తావు లేకుండా సర్వే చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 7 అనుగుణంగా విచారణలు చేయాలని చెప్పారు. ఈ నెల 25 వరకు అందరూ ఇట్టి సర్వేను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఎంపీడీ వో రమేష్ దీన్ దయాల్, ఎంపిఓ దారా శ్రీనివాస్, ఆర్ఐ నారపరాజు రామారావు, ఎఓ రాజు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలని ప్రార్థనలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని మర్కజ్ మక్కా మసీదులో, ముస్లిములు ప్రభుత్వ విప్ ఐలయ్యకు రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా, మంత్రి పదవి కేటాయించాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎంఏ ఎజాజ్, ఎండి నయీముద్దీన్, ఎండి గౌస్, చోటు మియా, కలీముల్లా, ఎండి ఖలీల్, బాబా, గూడుమియా, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేవీ విద్యార్థికి బాలశ్రీదేవి నగదు పురస్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌను



భారతదేశంలోనే ప్రప్రథమంగా యాదాద్రి భువనగిరి జిల్లా శారాజీపేటలో భగవద్గీత స్థూప నిర్మాత, వ్యవస్థాపకులు గట్టు వేణుగోపాల స్వామి ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన భగవద్గీత పఠన పోటీలో, ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థి ముస్కె బాలశ్రీదేవి ప్రథమ స్థానం పొంది రూ.25 వేల నగదు బహుమతి పొందినట్లు గట్టు వేణుగోపాలస్వామి, పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో పఠనా శక్తిని, జ్ఞాపకశక్తిని పెంపొందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి భగవద్గీత పఠనం ఎంతో ఉపకరిస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు భగవద్గీత పఠనం చేయించడం అవసరమన్నారు.ప్రథమ బహుమతి పొందిన బాలశ్రీదేవిని పలువురు ప్రముఖులు అభినందించారు.

బొందుగులలో గొర్రెల, మేకలపెంపకందారులతో సమావేశం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని బొందుగుల గ్రామంలో గొర్రెల మేకలపెంపకం దారులకు అవగాహనా సదస్సును ఇంటాస్ ఫార్మాకంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శీతాకాలంలో గొర్రెలకు మేకలకు ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, చలి నుండి మేకలను గొర్రెలను ఏ విధంగా రక్షించుకోవాలని, గొర్రెలను మేకలను ఎలాంటి గడ్డి రకాలు పెంచుకొని వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలనే విషయాల గురించి వివరించారు.ఈ సమావేశంలో మండల పశువైద్యాకారి డాక్టర్. ఎం.చంద్రారెడ్డి, ఇంటాస్ ఏరియా మేనేజర్ బుచ్చయ్య, శ్రీనివాసరెడ్డి, జి.అశోక్, భానుచందర్ పాల్గొన్నారు.

రాజపేటకు 108 వాహనం మంజూరు పట్ల బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట ప్రభుత్వాస్పత్రికి 108 అంబులెన్స్ మంజూరుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు చెప్పారు.బుధవారం వారు రాజపేటలో విలేకర్లతో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు మూడువాహనాలు మంజూరు కాగా మారుమూల మండలమైన రాజపేటకు ఒక 108 వాహనం ఇవ్వాలని బీర్ల ఐలయ్యను కోరిన వెంటనే సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ సందర్భంగా మండల ప్రజల పక్షాన ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామ్‌గళ్ళ శ్రీను, నమిల కేదారిగౌడ్, అంకతి బాలయ్య బిళ్ళ జలంధర్, మేడిశెట్టి సురేందర్, పెద్దోళ్ల జహంగీర్, పెద్దోళ్ల ప్రభాకర్, గౌటిలక్ష్మణ్, నరిశెట్టి కనకయ్య, కోయ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట



ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో మండలంలోని సిరిపురం గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన దోర్నాల విజయ చిత్రపటానికి శనివారం వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె కుమారులకు పీఏసీహెచ్ వైస్‌చైర్మెన్ అంబటి ఉపేంద్ర, రవీందర్‌రెడ్డి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, వివిధ పార్టీల నాయకులు కునూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, అంబటి యాదిరెడ్డి, కూనురు రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బహదూర్‌పేటలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘం, బహుదూర్‌పేటలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మండలకేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అర్హులైన నిరుపేదలకి గుర్తించి భూమి కేటాయిస్తూ పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, శాఖ కార్యదర్శి కొలనుపాక పొన్నాల పైన రవి, పోతు ప్రవీణ్, ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన బాలకృష్ణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ యాదాద్రి, భువనగిరి జిల్లాలో పర్యటించగా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోశాధికారి గుర్రాల బాలకృష్ణ, రఘుపాల్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.శాఖాపరమైన అంశాలను గవర్నర్‌తో చర్చించారు.

ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మామిడి వెంకట్‌రెడ్డిని హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో



ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం అధ్యయనం చేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. 2019 తర్వాత బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో నమోదు చేసుకున్న న్యాయవాదులకు హెల్త్‌కార్డులు ఇప్పటివరకు జారీ చేయలేదన్నారు.వెంటనే న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విశాఖ జడ్జిమెంట్‌లోని గైడ్ లైన్స్ ను అమలు చేయాలన్నారు. మహిళా న్యాయవాదులకు మెటర్నిటీ, వేసెక్టమీలకు హెల్త్ కార్డులను అమలు చేయాలని కోరారు.హెల్త్‌కార్డు లేని మహిళలందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. అన్ని బార్ అసోసియేషన్స్‌లో ప్రత్యేక మహిళా బార్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.న్యాయవాదులపై నిరంతరం జరుగుతున్న దాడులను అరికట్టాలంటే న్యాయవాద రక్షణచట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలోకి నూతనంగా వచ్చిన జూనియర్ న్యాయవాదులకు రూ.5వేల స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు.వివిధ కోర్టులలో ఖాళీగా ఉన్న ఆఫీసర్,స్టాఫ్‌ను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జిల్లాలోని వివిధ కోర్టులకు సొంతభవనాలు లేక న్యాయవాదులు, ఉద్యోగులు, క్లయింట్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,సొంత భవనాలను త్వరితగతిన నిర్మించాలని కోరారు.

ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధికారులను, ఎన్యుమరేటర్లను కోరారు.ఆలేరు పురపాలక సంఘంలో శుక్రవారం ఆర్డీఓ కృష్ణారెడ్డితో కలిసి సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సర్వే జాబితాలో పొందు పరుస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, సీఐ కొండల్‌రావు, ఎస్సై రజనీకర్, మున్సిపల్ కమిషనర్ కె.లక్ష్మి, మేనేజర్ శారద, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్,కానుగు బాలరాజు, కాలనీవాసులు బాలమని పాల్గొన్నారు.

బస్వాపురం ప్రధాన కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండలంలోని బస్వా పురం రిజర్వాయర్‌లో భాగంగా పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్ వరంగల్ నేషనల్ హైవే భువనగిరి బైపాస్ దీప్తి హోటల్ వద్ద పనులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభ ప్రతినిధుల సభా ప్రాంగణం పరిశీలన

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15 నుంచి జరిగే యాదాద్రిభువనగిరి జిల్లా సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభల ప్రతినిధుల ప్రాంగణాన్ని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ యాదాద్రిభువనగిరి జిల్లా మహాసభలకు 320 మంది ప్రతినిధులు రానున్నారని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభ చౌటుప్పల్ పట్టణకేంద్రంలో జరిగే గొప్ప బహిరంగ సభను ప్రతి ఒక్క కార్మిక, కర్షక సోదర, సోదరీమణులు ప్రతి ఒక్క గ్రామాల నుంచి తరలి రావాలని కోరారు.రాబోయే రోజులలో దేశంలోగాని, రాష్ట్రంలో గాని కమ్యూనిస్టు పార్టీలదే భవిష్యత్తు ఉంటుందని ఎ



చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ సభ నుండి తిప్పికొట్టే పోరాటాలు ఉధృతంగా చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఏడాది కాలం పూర్తి చేసుకున్న హామీలను ఇప్పటివరకు అమలు చేయడం లేదని తెలిపారు.పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్ మండలం కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఈ బహిరంగ సభను యాదాద్రిభువనగిరి జిల్లాలో 17 మండలాల నుండి భారీ ఎత్తున తరలివచ్చి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, గుంటోజు శ్రీనివాస్‌చారి, చౌటుప్పల్ మండల పట్టణ కార్యదర్శులు గంగాదేవి సైదులు, గోశిక కర్నాకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు, కృష్ణ, మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య ఆదిమూలం నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మరుగన పడుతున్న వీధి నాటకోత్సవాలు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



వీధి నాటకోత్సవాలు మరుగన పడుతున్నాయని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15న జరిగే యాదాద్రిభువనగిరి జిల్లా మూడో మహాసభలను పురస్కరించుకొని ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో వీధి నాటకోత్సవాలను శుక్రవారం ప్రజానాట్యమండలి యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ అధ్యక్షతన నిర్వహించారు.ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీధి నాటకోత్సవాలను డప్పు కొట్టి మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి చెరుపల్లి ప్రారంభించి మాట్లాడారు.గతంలో వీధి నాటకాలు బ్రహ్మాండంగా జరిగేవన్నారు.టీవీలు సెల్ ఫోన్లు సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉండడంతో వీధి నాటక ఉత్సవాలు చూసే పరిస్థితి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, పీఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న జక్కిడి నర్సింహారెడ్డి, అవ్వారు గోవర్ధన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల సదానందం,సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి,ఎండి పాషా,బండారు నరసింహ, చౌటుప్పల్ మండల పట్టణ కార్యదర్శులు గంగాదేవి సైదులు, గోశిక కర్నాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కౌన్సిలర్ దండ హిమబిందు, అరుణ్‌కుమార్, దోనూరు బుచ్చిరెడ్డి, అవ్వారు రామేశ్వరి పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే 20 నుండి నిరవధిక సమ్మె

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని ,ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల20 లోపు ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శుక్రవారం గ్రామ పంచాయితీ యూనియన్ నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు.జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ గ్రామాలలో అంటువ్యాధులు,అనారోగ్యం బారిన పడకుండా నిత్యం గ్రామంలో పారిశుధ్య కార్మికులుగా,మంచినీటి సరఫరా, డ్రైవర్స్‌గా వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతనం అమలు కావడం లేదని ,వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జీఓ నెం: 51ని తీసుకువచ్చి మల్టీపర్పస్ విధానం అమలుచేస్తారని, వెంటనే ఈజీఓను సవరించాలని కోరారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గతేడాది 34 రోజులు సమ్మె చేసిన సందర్భంలో నేటి ముఖ్య మంత్రి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ సంవత్సరం పూర్తి కావస్తున్న నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు.సమస్యల పరిష్కరించాలని డిసెంబర్ 17న చలో ఇందిరా పార్క్ కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమలో రాష్ట్ర,జిల్లావ్యాప్తంగా మొత్తం గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొంటున్నారని ,అయినా ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 20 నుండి గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, యూనియన్ జిల్లా నాయకులు యాదగిరి, బాలయ్య, రమేష్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభ జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 15,16,17వ తేదీలలో చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నారని, బహిరంగ సభను జయప్రదం చేయాలని పట్టణ ప్రజలు అభిమానులు, పార్టీ సభ్యులు ప్రజా సంఘాల సభ్యులు పెద్దఎత్తున కదిలి రావాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు.శుక్రవారం భువనగిరి పట్టణంలో హౌసింగ్ బోర్డ్‌లో సుమారు మూడు నెలల నుండి అండర్ పాస్ పైప్ లైన్ కోసం ఇరువైపుల రోడ్లను తవ్వి పైపులు వేసి రోడ్లు వేయడం లేదన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి స్కూల్ బస్సులు రావాలన్నా ఆటోలు రావాలన్నా కాలనీ ప్రజలకు మూడు నెలల నుండి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పాలకులు అధికారులు కాంట్రాక్టులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య, కల్లూరి నాగమణి , చింతల శివ, పాలడుగు రవి, సునీత, అంజలి పాల్గొన్నారు.

మోత్కూర్ : ఈ నెల 15,16,17వ తేదీలలో చౌటుప్పల్‌లో జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను విజయవంతం



భువనగిరిలో...

చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయకార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాయగిరిలోని సహృదయ అనాథవయోవృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని వయోవృద్ధులకు డా.చల్లా జయశ్రీ వైద్య సేవలందించారు. రెడ్‌క్రాస్ సంస్థ ఉచిత మందులను పంపిణీ చేసింది.. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఆశ్రమాల ద్వారా అనాథలకు, వయో వృద్ధులకు సేవలు చేయడం గొప్ప మానవత అన్నారు. ఆశ్రమాలు నడిపించుటలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం నియమావళి, నిబంధనలు ఉంటాయన్నారు.భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్ మాట్లాడుతూ వయోవృద్ధుల ఆశ్రమం ఒక దేవాలయం అన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు డా.జి. లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ పేదవారికి, నిరాశ్రులకు సేవలందించడంలో ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్‌చైర్మెన్ దిడ్డి బాలాజీ ప్యానల్ న్యాయవాది రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డా.షేక్‌హమీద్ పాషా, సభ్యులు ప్రభాకర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, జంపాల అంజయ్య ఎస్సీ ఉపేందర్ రావు,ఎస్సీ స్పందన, మచ్చేందర్,శివ ఆశ్రమం నిర్వాహకులు హకీమ్, వయోవృద్ధులు పాల్గొన్నారు.

రైతులకు బేడీలు వేసిన పోలీసులపై చర్య తీసుకోవాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

సంగారెడ్డి జిల్లా లగచర్ల ఘటనలో అరెస్టయిన రైతులకు సంకెళు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లిన పోలీసులపై చర్య తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రాల్లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో రైతు సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతుల పట్ల పోలీసుల వైఖరి సరి కాదన్నారు.రైతుల భూముల్లో ఫార్మా కంపెనీ పెట్టాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటనలో అరెస్టయిన హిర్యానాయక్‌కు గుండెనొప్పి రావడంతో జైలు నుండి హాస్పిటల్‌కు అంబులెన్స్‌లో తీసుకెళ్లకుండా పోలీస్ వాహనంలో బేడీలతో తీసుకెళ్లడం రైతులను దొంగలుగా, నేరస్తులుగా చిత్రీకరించడం తగదన్నారు.గత ప్రభుత్వం రైతులకు బేడీలేస్తే కోర్టులు సైతం మందలించాయన్నారు.ఈఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ



మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గన్నేబోయిన విజయభాస్కర్, కందుల హను మంతు, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, బోళ్ల వెంకన్న, అంబటి సురేందర్‌రెడ్డి, పులిభిక్షం, కరకంటి మల్లయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రిలో గైనకాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శిల్పను హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజగోపాల్ మానసికంగా,అసభ్యకరంగా వేధిస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. డాక్టర్ రాజగోపాల్ వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేశానని శిల్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శిల్పా చౌటుప్పల్ ప్రభుత్వ హాస్పిటల్ లో 4 నెలలుగా గైనకాలజీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తుంది.హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజగోపాల్ సిబ్బంది ముందు అవమానకరంగా,అసభ్యంగా మాట్లాడుతూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ఈనెల 5వ తేదిన చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. నా విధులను సక్రమంగా నిర్వహిస్తున్నా డాక్టర్ రాజగోపాల్ తనను అవమానకరంగా, మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్న చేస్తున్నాడని,అతనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గ్రంథాలయ స్ఫూర్తి మరింత పెరగాలి

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య
- గ్రంథాలయం చైర్మెన్‌గా అవేస్‌చిస్తీ ప్రమాణం

నవతెలంగాణ-భువనగిరి



స్వాతంత్ర్యయ పోరాటంలో గ్రంథాలయ పాత్ర ప్రముఖమైనదని, అదే స్ఫూర్తితో విద్యార్థులు విద్యావైజ్ఞానికంలో అగ్రభాగాన ఉండాలని బీర్ల ఐలయ్య విజ్ఞప్తి చేశారు.శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రగ్రంథాలయంలో నూతనంగా నియమింపబడ్డ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండి అవేస్ ఉర్ రెహమాన్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆడపు సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఐలయ్య మాట్లాడారు.విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని పోటీ పరీక్షలకు సంసిద్ధం కావాలని కోరారు. అవేస్ చిస్తి ప్రజలకు, విద్యార్థులకు గ్రంథాలయం అందుబాటులో ఉండే విధంగా ఆధునికరించాలని కోరారు. జిల్లాలో గ్రంథాలయల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికి కషి చేస్తుందని తెలిపారు.సందర్భంగా నూతన చైర్మెన్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు కే.గంగాధర్ , భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ రేఖ బాబురావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఎండి రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ చైతన్యరెడ్డి, భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేశం, వివిధ మండలాల నుండి జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంకుగా కొనసాగుతున్న ఏపీజీవీబీ జనవరి 1 నుంచి తెలంగాణ



గ్రామీణ బ్యాంకుగా పేరు మారబోతుందని ఆ బ్యాంకు నారాయణపురం శాఖ మేనేజర్ రుక్మేందర్‌బాబు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మన గ్రామీణ బ్యాంక్‌లను అనుసంధానం చేసి ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణబ్యాంక్ ఉండేలా చర్యలు తీసుకుందన్నారు.బ్యాంక్ పేరు మార్పు తప్పా ఎలాంటి మార్పు ఉండదన్నారు.డిసెంబర్ 28 నుంచి 31 వరకు బ్యాంక్ సేవలు పూర్తిగా ఆగిపోనున్నాయన్నారు.నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ(ఫోన్ పే,గూగుల్ పే) సేవలు పూర్తిగా పనిచేయ వన్నారు.ఖాతాదారులు సహకరించాలని కోరారు.28 లోపల బ్యాంక్‌కు వచ్చి సరిపడా నగదు క్యాష్‌ను తీసుకెళ్ళి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మైలార్‌గూడెం శుక్రవారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మదర్ డైరీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ కాదురి కృష్ణ, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండి అశోక్ చేతుల మీదుగా కాదురి మల్లేష్‌కు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పసుల శీను, గ్రామ శాఖ అధ్యక్షులు కాదూరి భానుచందర్, బండి ముత్యాలు, బండి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ పై చర్య తీసుకోవాలని రాస్తారోకో

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి మెరిట్ లేని మహిళకు ఉద్యోగ అవకాశం కల్పించిన ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బాధ్యత మహిళలు బర్ల స్వాతి, జెట్టి మహేశ్వరి, బాకారం ధనమ్మ చౌరస్తాలో ఫ్లకార్డ్స్ పట్టుకొని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్‌స్కూల్‌లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేసేందుకు కేర్ టేకర్ ఉద్యోగానికి, కేజీబీవీ బాలికల గురుకుల పాఠశాలలో హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఎంఈఓ నోటిఫికేషన్ జారీ చేశారన్నారు.అక్టోబర్ 8న దరఖాస్తుల స్వీకరించారన్నారు. కేర్ టేకర్ ఉద్యోగానికి సుమారుగా 30 మంది దరఖాస్తులు చేసుకున్నటు తెలిపారు.1:3 మెరిట్ ప్రకారం తాము కేర్ టేకర్ ఉద్యోగానికి అర్హత సాధించామన్నారు.అక్టోబర్ 23న తమని ఇంటర్వ్యూలకు రావాలని చెప్పిన ఎంఈఓ తమను రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇంటర్వ్యూ నిర్వహించకుండానే మెరిట్ జాబితాలో లేని మహిళకు ఉద్యోగ అవకాశం కల్పించారని ఆరోపించారు.తమ సమయం వృధా చేసిన ఎంఈఓపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యత మహిళల ఆందోళనకు మద్దతుగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రినరసింహ,నాయకులు జక్కర్తి పాపయ్య, చిలువేరుభిక్షం, చిలువేరు ముత్యాలు,పాండురంగానాయక్,వలిగొండ యాదయ్య రాపోలు భిక్షం, తదితరులు ఆందోళన చేపట్టారు.ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పర్యవేక్షణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం చొల్లేరు శుక్రవారం, గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిన్నం శ్రీనివాస్, గడ్డమీద శ్రీనివాస్, కొక్కలకొండ అరుణ, దొంతిసారం శ్రీరాములు, చింతకింది లక్ష్మిలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పర్యవేక్షించారు.

నేడు నేషనల్ లోక్ అదాలత్



నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 14న మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో నేషనల్ మెగా లోక్అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సందర్భంగా కోర్టు ఆవరణలో లోక్అదాలత్ కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఉషశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్‌లో వివిధ రకాలైన బ్యాంకు, బీఎస్ఎన్ఎల్, క్రిమినల్, సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య, లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్ మామిడి వెంకట్‌రెడ్డి, కోర్టు సూపరింటెండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

కుంకుడుపాముల జీపీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

- ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలంలోని కుంకుడు పాముల గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో రూ.20 లక్షలు మంజూరయ్యాయి.భవన నిర్మాణానికి స్థల సేకరణ చేసి, రానున్న కొద్దిరోజుల్లో ఎమ్మెల్యే వేముల చేతుల మీదుగా శంకుస్థాపన చేసి, నిర్మాణపనులు ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు.
కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్ల వెంకట్‌రెడ్డి

మా కుంకుడుపాముల గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వేముల వీరేశం రూ.20 లక్షలు మంజూరు చేయడం హర్షనీయం.ఆయనకు మా గ్రామ ప్రజలందరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నాం.

సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం 4 రోజు నిరవధిక సమ్మె

నవతెలంగాణ-నలగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నాల్గవ రోజు శుక్రవారం నిరవధిక సమ్మె ఉధృతంగా కొనసాగింది.విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ సమ్మెలోసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ , బొమ్మగాని రాజు .వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత , సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య రాష్ట్ర ప్రతినిధులు రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ , గౌరవ సలహాదారులు డి. నీలాంబరి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు , రాజకీయ పార్టీలు మద్దతు

కలెక్టర్ ఆఫీస్ ముందు జరుగుతున్న సమ్మెకు వివిధ మండల విద్యాధికారి లు, ఉపాధ్యాయ సంఘాలు , వివిధ రాజకీయ పార్టీలు వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిశీలించి తక్షణమే పరిష్కారం చూపాలని లేని యెడల విద్య వ్యవస్థ స్తంభిస్తుందని మండల విద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్,



వేముల పల్లి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ , నిడమనూరు మండల విద్యాధికారి ఎల్ వెంకన్న , ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి భిక్షపతి, జిల్లా కార్యదర్శి లచ్చిరాం నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిఐటీయు కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, బొట రవీందర్ హాజరై మద్దతు తెలిపారు

జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం డిమాండ్లు ఇవి

. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలి. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. . సమగ్ర శిక్ష ఉద్యోగులలో 61 సంవత్సరాల నుండి పదవి విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. . ప్రభుత్వ , విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి. . సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రి ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలి.

సమాన పనికి - సమాన వేతనం వెంటనే అమలు చేయాలి
కంచర్ల మహేందర్ రాష్ట్ర కార్యదర్శి



20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తంచేశారు, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి - సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నారు

.పే స్కెల్ అమలు చేయాలి
గౌరవ సలహాదారులు డి. నీలాంబరి



2023 సెప్టెంబర్ 13న హన్మకొండ లో జరిగిన సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు..1100 ఉద్యోగులలో దాదాపుగా 800 మంది ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరు అవుతున్నారు ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తాం.

యాదాద్రి భువనగిరి జిల్లాలో..

గ్రూపు-2 కు 14 కేంద్రాల ఏర్పాటు

- అరగంట ముందు గేట్లు మూసివేత
- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రూప్-2 పరీక్షకు 14 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 6078 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గ్రూప్ -2 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ తమ సెంటర్లను ఒక్క రోజు ముందుగానే చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసి వేస్తారు.

గ్రూప్-2 పోస్టులకు నాలుగు పేపర్ల వారీగా వివరాలు ఇలా.....

ఈ నెల 15వ తేదీన మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్షమధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు ఉంటుంది. ఈ నెల 16వ తేదీన పేపర్-3 ఉదయ10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ -4 మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష జరగనుందని తెలిపారు.

పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ సూచనలు..

పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షా రాసే అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన విధంగా పూర్తి చేయాలన్నారు.

టీజీపీఎస్సీ వెబ్సైట్ ద్వారా గ్రూప్ టు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి.అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.పరీక్షాకేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని,పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్‌తో మూడు పాస్‌పోర్టు ఫొటోలతో పాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణపత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు.

పరీక్షాకేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి....

పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు.

పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్‌పెన్‌తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు.

అరగంటకోసారి బెల్ మోగుతుంది....

పరీక్ష సమయపాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు.

గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేసాం కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు 14 కేంద్రాలు ఏర్పాటు చేశాం,.పీరీక్ష నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాం.

కాంగ్రెస్‌లో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన సమయంలో ,తగిన విధంగా గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం యూత్ కమిటీలు ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని, నియోజకవర్గస్థాయి, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా వైయస్ ఎన్, షాదీఖాన గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్‌పోస్టులు ఉంటాయన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు నందరాజు ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు, బాగా కష్టపడ్డాడని అభినందించారు. మిమ్మల్ని ఒక కార్యకర్త కాకుండా నాయకులు గుర్తించే బాధ్యత నాదని చెప్పారు.మీ అందరికీ పెద్దపీటవేసే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపిస్తే, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మనమే అధికారం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. గ్రామాలలో పింఛన్, రేషన్ , ఇతర స్కీములు ప్రజలకు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కళ్లేపల్లి శ్రీశైలం, నియోజకవర్గ నాయకులు కానుక బాలరాజు, మహిళా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నంద రాజుగౌడ్, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్, జిల్లా నాయకులు సురేష్ గౌడ్, మండలాల యూత్ అధ్యక్షులు, గంధ మల్ల నవీన్, ఉత్తేజ్ గౌడ్, రమేష్, సాత్విక్, శ్రీను, అనిల్, పరేష్, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కే.వెంకటేశ్వరరాజు, యజాజ్, గంధమల్ల అశోక్,ఇల్లెందుల మల్లేశం, అరె ప్రశాంత్, బాబా పాల్గొన్నారు.



బీమా డబ్బులు ఇప్పిస్తానని సీఈవో మోసం !

- మోసపోయిన తల్లీకొడుకు సొసైటీ భవనం ముందు నిరసన

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తానని లంచంగా రూ.20వేలు తీసుకొని ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించకుండా నడిగూడెం మండలం తెల్లబెల్లి సీఈఓ ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపిస్తూ సొసైటీ భవనం ముందు తల్లీ కుమారుడు నిరసనకు దిగిన ఘటన నడిగూడెం మండలం తెల్లబల్లి సహకార సంఘంఎదుట శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలం సింగారంకు చెందిన బుర్ర పుల్లయ్య తెల్లబల్లి సొసైటీలో సభ్యుడిగా ఉన్నాడు. కాగా పుల్లయ్య కరెంట్ షాక్‌తో గురై చనిపోవడంతో పుల్లయ్యకు డబ్బులు వస్తాయని తెలబెల్లి సీఈవో ప్రభాకర్‌రావు పైఅధికారులకు డబ్బులు ఇస్తే బీమా మంజూరు అవుతుందని చెప్పి పదివేల రూపాయలు లంచంగా తీసుకున్నాడు. అంతేకాక పుల్లయ్య చిన్న కుమారుడి వద్ద కూడా రూ.10 వేలు లంచం తీసుకున్నట్లు బాధితులు వాపోయారు. డబ్బులు తీసుకొని ఏండ్లు గడుస్తున్నా ఇన్సూరెన్స్ డబ్బుల కోసం సీఈఓను సంప్రదిస్తే మీ తండ్రిపై రుణం ఉందని అది కట్టాలని మోసపూరిత మాటలు చెబుతున్నట్లు వాపోయారు. డబ్బులు తీసుకుని ఏళ్ల గడుస్తున్నా బీమా డబ్బులు ఇప్పించక పోవడంతో గత్యంతరం లేక సొసైటీ భవనం ముందు తన తల్లితో కలిసి నిరసనకు దిగినట్లు చెప్పారు. ఇప్పటికైనాపై అధికారులు విచారణ జరిపి సీఈఓ పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని తల్లి కుమారులు ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా డిసిఓకీ ఫిర్యాదుచేసినా ఫలితం లేదన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన నమిల పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-రాజపేట



జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా రాజపేట మండలం నెమిల పాఠశాల నుండి ఇన్‌స్పైర్ అవార్డ్‌కు ముగ్గురు పిల్లలు ఎంపికయ్యారని ఆ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మొదటి టైటిల్ ఆధునిక మ్యాన్‌హోల్ అనేది యాక్సిడెంట్ ప్రొటెక్ట్ వర్కింగ్ ప్రిన్సిపల్ నీటి పీడనం డైనమోలో విద్యుత్తును ఉత్పత్తి చేస్తుందన్నారు.వర్షం పడినప్పుడు రోడ్డుపై వెళ్తుంటే మ్యాన్‌హోల్ తెరిచిన స్థలం తెలియక ప్రమాదాలు జరుగుతుండగా వర్షం పడినప్పుడు మ్యాన్‌హోల్ చుట్టూ ఉన్న గ్రీన్ ఎల్ఈడీ లైట్లు ఆటోమేటిగ్గా వెలిగి మ్యాన్‌హోల్‌ను తెలుసుకొని మ్యాన్‌హోల్ వైపు నుంచి మెల్లగా కదిలితే ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. రెండవ ఇన్నోవేషన్ వివరాలను తెలుపుతూ ఎరువులు లేకుండా కీటకాలను చంపే ఎలక్ట్రో మెష్ దీని ఉద్దేశం పంటలను నాశనం చేయడం, పురుగు మందులు లేకుండా ఎలక్ట్రో ఇన్సెక్ట్ కిల్లింగ్ మెష్‌పంటను నాశనం చేసే కీటకాలను చంపుతుందన్నారు. కీటకాలు ఎలక్ట్రో ఇన్సెక్ట్ కిల్లింగ్ మిషన్‌లో పడి పంటలకు ఎటువంటి హాని కలిగించకుండా చనిపోతాయన్నారు. ఎరువులు డబ్బు మానవ శక్తిని ఆదా చేస్తాయన్నారు. ఎల్‌పీజీ గ్యాస్ లీకేజీని గుర్తించడంపై ప్రాజెక్టును వివరిస్తూ ఆటోమేటిక్ సిలిండర్ రెగ్యులర్ ఆఫ్ ఉద్దేశం, ఎల్‌పీజీ సిలిండర్ పైపు పాడైపోయినట్టయితే రెగ్యులేటర్ గ్యాస్ లీకేజీకి డామేజ్ అయితే సిలిండర్ దగ్గర ఉన్న రెగ్యులేటర్ ఆందోళన లేకుండా ఆఫ్ చేయబడుతుందన్నారు .సెలెక్టయిన ఇన్‌స్పైర్ అవార్డ్‌కు గైడ్ టీచర్స్‌గా టి. ప్రసూనకుమారి, వి.భారతి వ్యవహరించారన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎమ్.శ్రీవాణి, ఐ.వైష్ణవి, ఎమ్.శిరీష పాల్గొన్నారు.

వినూత్న ఆవిష్కరణలు చేయడం అభినందనీయం



- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి పరిష్కార దిశగా ఆలోచించి, వినూత్న ఆవిష్కరణలు చేయడం హర్షణీయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయగిరిలోని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2024-25 జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన 2023-24 కార్యక్రమం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు..ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని, ఇ ముముందు మరిన్ని అబ్బురపడే ఆవిష్కరణలు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు వినూత్నంగా ఆలోచించే విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించి వారిలో దాగున్న సృజనాత్మకతను వెలికితీయాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ అన్నారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా ఎదగాదానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సైన్స్‌ఫేర్ విజయవంతం కావడం కోసం కృషి చేసిన అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆయన అభినందించారు. రెండు రోజుల ప్రదర్శనలో 118 ఇన్స్పైర్ ప్రాజెక్టులు, 215 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది. వాటిలో నుండి 12 ఇన్స్పైర్ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, విద్యా శాఖ సహాయ సంచాలకులు ప్రశాంత్‌రెడ్డి, జిల్లా సైన్సు అధికారి రాజశేఖర్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ కలిసిన గణేష్

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మెన్ బక్కి వెంకటయ్యను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఎస్సీ ,ఎస్టీ లకు జరుగుతున్న అన్యాయాలపై ఆయనతో చర్చించి పలు అంశాలను చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తాననితెలిపారు. అంతకుముందు చైర్మెన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి యాదయ్య, గట్టి గుండ్ల రవి, మేడి యేసు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేసిన బాల్యమిత్రులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన ఓంటేద్దు సైదులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కుగురై మృతి చెందారు. సైదులు బాల్యమిత్రులు దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా రూ.3,500 ఆర్థికసాయాన్ని సైదులు కుటుంబ సభ్యులకు అందజేశారు.అంతకుముందు సైదులు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనకబోయిన వెంకటేష్, చిన్నంకృష్ణ, కొండేం మహేందర్, వల్లాల శ్రీనివాస్, ఒంటెద్దు రమేష్ పాల్గొన్నారు.

వేములకొండ మత్స్యశాఖ ఎన్నికల నోటిఫికేషన్

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలపరిధిలోని వేములకొండ మత్స్యపారిశ్రామిక సహకారసంఘం ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారి బి.శ్రీనివాస్ శుక్రవారం జారీ చేశారు. ఈనెల 17,18,19వ తేదీలలో నామినేషన్లు 20న పరిశీలన 21న ఉపసంహరణ ఉంటుందన్నారు. ఈనెల 26న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల బీజేపీ అధ్యక్షులు యానాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తాటికల్ గ్రామంలో భూత్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమించారు. 244వ బూత్‌కి కారింగు శ్రీనివాసులు,245 భూత్ కి చనగాని పెద్ద సైదులు,246కి చనగాని చిన్న సైదులు నియమితులయ్యారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చనగాని రాములు, జిల్లా ఎస్టీ మోర్చా కార్యదర్శి బండమీది శ్రీకాంత్, రమేష్ , శ్రవణ్, జానయ్య సాయిలు, లక్ష్మయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆరెగూడెంకు చెందిన కొప్పుల సుధీర్ రెడ్డి, అన్నేపు వాడకు చెందిన అన్నెపు పద్మలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను శుక్రవారం మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మోత్కూరు పట్టణఅధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆవిశెట్టి అవిలిమల్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,కారు వెంకన్న,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,అన్నెపు పద్మ,బుంగపట్ల యాకయ్య, బయ్యని రాజు,గుండు శ్రీను,అన్నెపూ నరసింహ,పల్లపు సమ్మయ్య,కోమటి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి శిరీష దంపతులు అన్నదాతగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఇన్విజిలెటర్లకు శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 15,16 వ తేది లలో గ్రూప్-2 పరీక్షలు ఉన్నందున యూనిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రాయగిరి, నవభారత్ డిగ్రీ డిగ్రీ కాలేజ్, శ్రీ లక్ష్మీనరసింహ డిగ్రీ కాలేజ్, గ్రూప్-2 ఎగ్జామ్స్ సెంటర్‌లో శుక్రవారం ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ బాలాజీ, చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ అంపటి, మహమ్మద్ ఇస్మాయిల్, రాజీవ్,కృష్ణ, ప్రియాంక, అనిత, మౌనిక, శ్వేత పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నూతన అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్ఎస్‌యూఐ ఆలేరు పట్టణ నూతన అధ్యక్షులు ఎన్నికైన ఊత పవన్, మండల అధ్యక్షులుగా ఎన్నికైన గంధమల్లనవీన్‌ని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యజాజ్, కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు

నవతెలంగాణ-గరిడేపల్లి

ఈ నెల 16, 17వ తేదీలలో కలెక్టర్ కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని సీఐటీయు జిల్లా నాయకులు యస్‌కే యాకూబ్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులను ప్రభుత్వం పట్టించుకోట్లేదని తద్వారా వారు అనేక సమస్యలు గురి అవుతున్నారని అన్నారు. ఏజీన్సిలకు కనీసం వేతనం 26వెల రూపాయిలు ఇవ్వాలని అలాగే గ్యాస్ అందించాలని మెనూ చార్జెస్ పెంచాలని మాస్కులు యూనిఫామ్ ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచి వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమలో అంజయ్య లలిత మంగమ్మ లక్ష్మి విరమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి బహుమతి ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా సైన్స్ ఫెయిర్‌లో, గణిత విభాగంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, ఆలేరు మండలం టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్వేత జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థిని అభినందించారు. మెమెంటో అందజేశారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి, గైడ్ టీచర్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందము, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ విద్యార్థినిని అభినందించారు.

గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- అదనపు కలెక్టర్ పి.రాంబాబు
- అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గ్రూప్ 2 రీజినల్ కోఆర్డినేటర్ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి వెంకటేశులతో కలిసి చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు రెండు రోజులపాటు జరగనున్నాయని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణంలో 30 సెంటర్లు ఏర్పాటు చేశామని అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ ల పాత్ర కీలకమైనదని ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశామని అదే స్ఫూర్తితో గ్రూప్ 2 పరీక్షను సైతం విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపర్ ఇంటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు ఐడి క్రియేట్ చేసుకోవాలి

- స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేశ్

నవతెలంగాణ-భువనగిరి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఏబీసీ ఐడీ క్రియేట్ చేసుకోవాలని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ యూజీసీ నిబంధనల ప్రకారం 2021, 2022, 2023 విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులంతా తప్పనిసరిగా ఏబీసీ ఐడీ పొందాలని సూచించారు. ఐడీ క్రియేట్ కోసం అడ్మిషన్ నెంబరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు, పాన్‌కార్డులు ఉపయోగించాలన్నారు. 2024 డిసెంబర్ నెలలో 14, 15 తేదీలలో జరగాల్సిన కాంటాక్ట్ తరగతులు టీజీ పీఎస్సీ గ్రూప్-2 పరీక్షలు జరుగుతున్న కారణంగా ఓపెన్ యూనివర్సిటీ తరగతులు రద్దు చేశామన్నారు. తరగతుల నిర్వహణ తదుపరి షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓపెన్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను లేదా భువనగిరి స్టడీ సెంటర్ ఇన్‌చార్జి బొజ్జబాలయ్య 9000590545కు సంప్రదించాలని కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ నగేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన తన బాల్యమిత్రుడు, బైరి రమేష్‌గౌడ్ కూతురు ప్రణతి వివాహం ప్రశాంత్ ప్రశాంత్‌గౌడ్‌తో కొలనుపాకలోని ఆర్ఆర్‌గార్డెన్స్‌లో వైభవంగా నిర్వహించారు వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొనపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, కొనపాక గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, డాక్టర్ నాగేందర్, దూడల రమేష్, బాధిని కాళిదాస్, కొల్లూరు మాజీ ఎంపీటీసీ కోటగిరి, ఆంజనేయులు, రత్నాకర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల రిమాండ్

నవతెలంగాణ-మఠంపల్లి



ఈనెల 5న మండలంలోని భీమ్ల తండాకు చెందిన పానుగోతు పాచు అనే వ్యక్తిని పాత కక్షల నేపథ్యంలో హత్య చేసిన విషయం విధితమే. ఈ కేసులో విచారణ అనంతరం శుక్రవారం సీఐ చరమంద రాజు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ విషయం మాట్లాడుతూ మృతుని గ్రామానికి చెందిన పానుగోతు కొండా నాయక్, పానుగోతు శోభన్ అను వారు సుల్తాన్ పూర్ తండా గ్రామ శివారులో అతి కిరాతకంగా ఇనుప రాడ్, కత్తి, రాళ్ళతో కొట్టి చంపినారనీ సదరు హత్య కేసు పూర్తి విచారణ అనంతరం నేరస్తులైన పానుగోతు కొండా నాయక్, పానుగోతు శోభన్ హత్యకి కుట్ర చేసిన పానుగోతు కోటయ్య, పానుబోతు కోటలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఉత్తమ రైతుగా ఎంపికైన కంచి మల్లయ్యకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనస్థానం, పాలెం, నాగర్‌కర్నూల్‌లో జరుగుతున్న విశ్వవిద్యాలయ వజ్రోత్సవ కార్యక్రమంలోభువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన గ్రామ రైతు కంచి మల్లయ్య ఉమ్మడి నల్గొండ జిల్లా ఏకైక ఉత్తమ రైతుగా ఎంపికయ్యాడు.కాగా శుక్రవారం ఆయన్ను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్‌చైర్మెన్ జి.చిన్నారెడ్డి రైతు అవార్డును అందజేసి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రైతు కంచి మల్లయ్య మాట్లాడుతూ తనకు వ్యవసాయ రంగంలో ఆధునికసాంకేతికను నిరంతరం అందజేస్తూ, ప్రోత్సహిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నా అప్లోడ్ చేయని అధికారులు

- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 28 2023 నుంచి వ తేదీ నుంచి జనవరి 6వ 2024 వరకు తేదీ వరకు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు.గ్యారెంటీ పథకాలకు ప్రజాపాలన దరఖాస్తు కీలకంగా కానుంది.కానీ అధికారులు మాత్రం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారునికి సంబంధించి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయకపోవడంతో లబ్దిదారులు లబోదిబో మంటున్నారు. వివరాలను పరిశీలిస్తే భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో బండి పద్మమ్మ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎంపీడీవో కార్యాలయంలో ఆమె దరఖాస్తును అప్‌లోడ్ చేయకపోవడంతో ఇందిరమ్మ ఇంట్లో ఎంపికలు అన్యాయం జరిగింది. ఇలాంటి విషయాలను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇందిరమ్మ ఇంట్లో పై భువనగిరి ఎమ్మెల్యే దృష్టి కేంద్రీకరించి ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని , పేద ప్రజలకు న్యాయం చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.



బొమ్మలరామారం మండలకేంద్రంలోని నాలుగో వార్డుకు చెందిన ఏశబోయిన నవనీత డిసెంబర్ 30వ తేదీన ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు.మహాలక్ష్మి పథకానికి, ఇందిరమ్మ ఇండ్ల కోసం, గృహ జ్యోతి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి సంబంధించిన ప్రజా పాలన దరఖాస్తు కంప్యూటర్ల అప్‌లోడ్ చేయలేదని సంబంధిత అధికారులు తెలపడంతో వారు చేసేదేమీ లేక లబోదిబోమంటున్నారు.గృహ జ్యోతి పథకం రాకపోవడం, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని అడిగినప్పటికీ స్పందించకపోవడంతో ఎంపీడీవోను అడగడంతో ఎంపీడీవో కంప్యూటర్లో అప్లోడ్ చేయలేదని చెప్పారని బాధితురాలు వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజాపాలన దరఖాస్తు కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేసి , ప్రభుత్వ సంక్షేమపథకాలు అందేలా చూడాలని అధికారులను కోరుతున్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తులు నమోదు కాని వారి పరిస్థితి ఏమిటి....?

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారుల తప్పిదం కారణంగా కంప్యూటర్లు అప్‌లోడ్ చేయకపోవడంతో లబ్దిదారులు సంక్షేమ పథకాలకు అనర్హులుగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడింది.కాగా ఈ పరిస్థితిని సరిదిద్దడానికి మళ్లీ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని కంప్యూటర్లో రీ అప్‌లోడ్ చేయడానికి అవకాశం ఉంటే బాగుండేది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.ఈ విషయంపై యాదాద్రి భువనగిరి జిల్లా (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ గంగాధర్‌ను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

మాతోనే మండల అభివృద్ధి సాధ్యం

- నీటి పారుదల, పౌర సరఫరాల శాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం



మండల అభివృద్ధి తమతోనే సాధ్యమని నీటి పారుదల, పౌర సరఫరాల శాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం నుండి రేవూరు వరకు రూ.20 కోట్లతో ఆర్అండ్బీ డబల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు సూచించారు. అలాగే లిఫ్టలకి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకి తెలియపరిస్తే మరమ్మతులు చేపిస్తానని మంత్రి హామి ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలు మూడు దశబ్దాలుగా నన్ను గుండెల్లో పెట్టుకొన్ని చూసుకుంటున్నారని, వారికి అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమని, తాను మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఈ ప్రాంత అభివృద్ధి కోసం రోడ్లు వేపించానని, లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా రైతులకి సాగు నీరు వసతి ఏర్పాట్లు చేశామని అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ని తీసుకొచ్చి అంబేద్కర్ విగ్రహం, అలాగే అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. మీ జీవితాలు బాగుపడి, మీ కుటుంబాలు సంతోషంగా ఉండేందుకు ఈ ప్రాంతాన్నికి అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసి, అభివృద్ధి పర్చి, ప్రజల ఆస్తులు రెట్టింపు చేసేందుకు మీ ఉత్తమన్న నిరంతరం కృషి చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందన లాల్, ఆర్ అండ్ బి ఈ ఈ సితారామ్, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, అధికారులు, సిబ్బంది, కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను ఈనెల 14న ప్రారంభిస్తున్న నేపథ్యంలో పెంచిన డైట్ చార్జీల వివరాలను ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్లో అందరికీ కనిపించే విధంగా ఫ్లెక్సీ ల ద్వారా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం ఆమె పెంచిన డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమ ఏర్పాట్ల విషయమై సంబంధిత జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 40శాతం డైట్ చార్జీలు పెంచిన విషయం తెలిసిందేనని , అంతేకాక డైట్ మెనూ లో సైతం కొన్ని మార్పులు తీసుకురావడం జరిగిందని, కాస్మోటిక్ చార్జీలు సైతం పెంచడం జరిగిందని అన్నారు. ఈనెల 14న నిర్వహించనున్న డైట్ చార్జీల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను తప్పనిసరిగా ఆహ్వానించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ల సర్వేపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలోని కొన్ని మండలాలలో జిల్లా సరాసరి కన్నా సర్వే బాగా నిర్వహిస్తున్నారని, అందుకు ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయా మండలాల అధికారులను అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ల సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా ఇలాగే కొనసాగించాలని అన్నారు. గ్రూపు2ను విజయవంతం చేయాలి. ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్షలు నల్గొండ జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విజయవంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తదితర అంశాలపై ఆమె టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు.

లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేయడం సరికాదు

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

నవతెలంగాణ -మిర్యాలగూడ



రైతులపై అక్రమ కేసులు పెట్టి సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఖైదీలుగా చేసి చిత్రహింసలకు గురిచేయడం వల్లే హీర్యానాయక్ అనే గిరిజన రైతుకు గుండెపోటు వచ్చిందని, అయినా కనికరించకుండా కరుడుగట్టిన ఖైదీలకు బేడీలు వేసినట్టు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం సరికాదని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తుంగపాడు లో జరిగిన రైతుల సమావేశంలో మాట్లాడారు లగచర్లలో అధికారులపై దాడి చేశారనే పేరుతో అరెస్టైన గిరిజన, దళిత,పేద రైతులను సంగారెడ్డి జైల్లో సైతం చిత్రహింసలకు గురిచేస్తున్నారనాడానికి గిరిజన రైతు హిర్యా నాయక్ సంఘటనే నిదర్శనమని ఆరోపించారు. క్రింది స్థాయి అధికారులే రైతుకు బేడీలు వేశారని అందులో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదనే సాకుచూపి తప్పించుకోవాలని చూస్తున్నదని విమర్శించారు. బేడీలు వేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు రమేష్ రైతులు పాల్గొన్నారు




ఆర్థికసాయం అందజేసిన బీర్ల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన గౌరారం భిక్షపతి ఐరన్ దుకాణం ప్రమాదవశాత్తు (కరెంటు షాక్ తో)దగ్ధం కావడంతో, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం బాధితున్ని పరామర్శించడంతో పాటు ఆర్థికసాయం అందజేశారు.ప్రమాదవశాత్తు కాలిపోయిన సామగ్రిని అందిస్తామని హామీ ఇచ్చారు..యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు శీలం కస్తూరి జన్మదినం వేడుకల్లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆమె నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర



నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండల కేంద్రములోని ఆరెగంటి వారి ఇంటి వద్ద జరుగుతున్న రిసెప్షన్‌కి హాజరై శనివారం ఆరెగంటి వినోద్-జ్ఞానేశ్వరి నూతన వధూవరులను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మిట్టపల్లి శ్రీనివాస్, ఆరెగంటి రమేష్,మేకల అనిల్, ఉదయ్,కోటి, సుబ్బారెడ్డి, రవీందర్ రెడ్డి, మహేష్ ఉడత, శ్రీధర్ రెడ్డి, షేక్ అబ్బాస్, ఆనంద్, నగేష్,ఈదా సైదులు,పులి సాయిలు, పోలోజు రమేష్ చారి, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,పాశం శ్రీనివాస రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గాన్ని కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఆలేరు నియోజకవర్గంను కరువు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతానని, తెలంగాణను ధాన్య భాండాగారంగా చేయడమే తనలక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో శుక్రవారం వలిగొండ చెరువు నిండి అలుగు పారుతుండడంతో బీర్ల ఐలయ్య గ్రామస్తులు, రైతులతో కలిసి పసుపు కుంకుమ వేసి, హారతి ఇచ్చి, పువ్వులు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రత్యేకశ్రద్ధ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడినా కూడా ఆలేరు నియోజకవర్గంలో వర్షాలు బాగా పడలేదు ఏ చెరువు నిండా లేదు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో దాదాపు 110 చెరువులు నింపుకున్నామని అన్నారు. కొండపోచమ్మ, తపస్పల్లి, మల్లన్న సాగర్, దేవాదుల వంటి ప్రాజెక్టులతో ఆలేరు నియోజకవర్గంలోని ఏడు మండలాలు సస్యశ్యామలం చేసే దిశగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టులకు ఇచ్చి బిల్లులు చెల్లించకపోవడం తోటి కొంత ఆలస్యం అయిందని అన్నారు. జిల్లాలోనే 60 లక్షల చేప పిల్లల పంపిణీ చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందం రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పిఎసిఎస్ డైరెక్టర్ ఏమాల ఏలేందర్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నసీరుద్దీన్, గూడూరు కనకమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మాజీ వార్డ్ సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్, గజం లక్ష్మీనరసయ్య, ఎండి.జహంగీర్, వాకిటి లక్ష్మీనారాయణ, హరిబాబు, యాకూబ్, ఈదయ్య, కిష్టయ్య, వాకిటి కృష్ణ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండపల్లి సత్తయ్య

నవతెలంగాణ -క్లాక్‌టవర్



సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ముందు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 4వ రోజు నిరవధిక సమ్మె శిబిరానికి ఆయన హాజరై మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. 18 ఏండ్లనుండి సర్వ శిక్ష ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం వారి నైపుణ్యాన్ని ,కృషిని అందిస్తున్నారన్నారు. వీరిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబానికి చెందినవారని, వారి స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగి కి జీవిత బీమా 10 లక్షలు ,ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు అవుట రవీందర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మెలుగురి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, వివిధ కేటగిరి ల ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో కొనసాగాలి

- ఐపీఎస్ కొల్లు సురేష్ కుమార్

నవతెలంగాణ-కోదాడరూరల్



విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో కొనసాగాలి అని ఐపీఎస్ కొల్లు సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండలం చల్లపల్లి గ్రామంలో తను చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడారు. తను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బాలానగర్ పరిధిలో పనిచేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానంలో కొనసాగాలని కోరుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ పాఠశాలకు డెస్క్ బెంచీలు, 50 వేల రూపాయల విలువ చేసే సైన్స్ కిట్ ,పబ్లిక్ అడ్రస్ సిస్టం, కంప్యూటర్, ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని తెలియజేశారు. అదేవిధంగా తను చదువుకున్న బడి రుణం తీర్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జామెట్రీ బాక్సులు అందజేత

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాలలో ప్రముఖ పారిశ్రామికవేత్త వై ఆర్ పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిశాల రవి ప్రసాద్ జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్యన ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జామెట్రీ బాక్సులు వితరణ చేశారు.ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ మున్సిపల్ కౌన్సిలర్ యామా కవితా దయాకర్ లు పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ జామెంట్రీ బాక్స్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్సూర్‌అలీ, వినాయక్, రాములు, సుధారాణి, కుశలకుమారి,మైమూన బేగం, పి.ఆర్.టి.యు అర్బన్ శాఖ మాజీ అధ్యక్షులు గాదే వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో పల్లెలు సస్యశ్యామలం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-మోటకొండూరు



మోటకొండూరులో మొదటగా అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలలేశారు. అలుగు పోస్తున్న చెరువును శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడి ప్రజలను చూస్తుంటే ఒక పండగ వాతావరణం తలపిస్తున్నదన్నారు. మోటకొండూరును దత్తత తీసుకుంటానని మాట ఇచ్చానని గడిచిన సంవత్సరంలో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా 2 కోట్లా 35 లక్షల రూపాయలతో సీసీరోడ్లు వేశామన్నారు.పెద్దబావికి రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం, మోటకొండూరులో అంగన్వాడీ కేంద్రానికి రూ.12 లక్షలు ఇక్కడి కూరగాయల షెడ్లకు రూ.12 లక్షలు,అదేవిధంగా ల్యాండ్ అక్వేషన్ చేసి మూడు బిల్డింగ్ ప్రపోజల్ పెట్టామన్నారు.ఎమ్మెల్యే ఎంపీ నిధుల నుండి రూ.50 లక్షలు పెట్టామని గత ప్రభుత్వాలు అప్పులు చేస్తే అప్పులని తీర్చు తున్నామని ఇక్కడి ప్రాంత ప్రజల కోసం సపరేట్ మార్కెట్ యార్డ్ తీసుకువస్తామని, బ్యాంకు కూడా తీసుకువస్తామని మాట ఇస్తున్నానన్నారు.పాడైపోయిన రోడ్లను బాగు చేయిస్తానన్నారు.పదేండ్లలో బీఆర్ ఎస్ చేయలేని పనులు 10 నెలల్లో మేము చేస్తున్నామని తపాస్‌పల్లి నుంచి కొన్నె బొందుగుల కొలనుపాక చెరువులకు నీరు అందిస్తున్నామన్నారు.72 లక్షలు తానే స్వయంగా ఖర్చు చేశానన్నారు.దాతర్‌పల్లి రాళ్ళ జనగాం వద్ద ఓటీ కట్టియ్యకపోతే చెరువు నిండేదా అని, తెలివి ఎవరికి ఉన్నదో మీరే తేల్చుకోవాలన్నారు. గుట్ట బ్రహ్మోత్సవాల కోసం గండి చెఱువు నింపినపుడు ఆలేరు చెరువులకు నీరు తేవాలని సోయి లేదా అని నిప్పులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అమలయ్యేట్లు చూస్తామని మాట ఇస్తున్నానని అన్నారు. అనంతరం సీపీఐ(ఎం) నాయకులు వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు మాట్లాడుతూ మండలకేంద్రం ఏర్పాటై ప్రభుత్వ కార్యాలయాలు స్థలాలు లేకపోవడం, సీసీ రోడ్లు లేకపోవడం, లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని 950 సర్వే నెంబర్ లో ఉన్న 400 ఇండ్లకు గ్రామ కంఠం గా రివిజన్ రికార్డు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి ని 30 పడకల ఆస్పత్రిగా మార్చి 24 గంటల వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఎల్లాంల సంజీవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ కొంతం మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ ఘాన్సి, నెమ్మాని సుబ్రహ్మణ్యం, జూకంటి మధు వడ్డెబోయిన మహేందర్ బందేల పోచయ్య, చీరాల ఉపేందర్, చిన్న బత్తిని రోమన్, చెరుకు అనిల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ పర్మిషన్‌ను రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



మోతే మండలంలోని రావి పహాడ్ గ్రామంలో నిర్మించే ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్,సిపిఐ సీనియర్ నాయకులు దంతల రాంబాబులు ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి ఎస్ఎంకె వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కంపెనీ వలన నీరు గాలి కలుషితం అయ్యే పరిస్థితి ఉన్నది అలాగే ఆహార ఉత్పత్తుల కొరత కూడా ఏర్పడుతుందని అన్నారు. కలుషితమైన నీటి మూలంగా పంట పొలాలు దెబ్బ తినడమే కాకుండా, ప్రజలు అనారోగ్యం బారిన పడతారు అని అన్నారు. అమెరికాలో కూడా ఈ ఫ్యాక్టరీల వలన ప్రజలకు అనేక నష్టాలు జరిగినట్లు ఆ దేశ వార్షిక నివేదికలో వివరించాయి అని తెలిపారు. మన రాష్ట్రంలో నిర్మల్ జిల్లా దిలావత్ పూర్ లో నిర్మించే ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజల ఆందోళనతో ప్రభుత్వం రద్దు చేసింది చిత్తనూర్ లో నడుస్తున్న ఫ్యాక్టరీ వలన అనేక నష్టాలు జరుగుతున్నాయని దీర్ఘకాలిక వ్యాధులతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పోచి ఉన్నది కాబట్టి రైతులు ప్రజలకు నష్టం జరిగే రావి పహాడ్ లో నిర్మించే ఎస్ఎంకె ఇథనాల్ కంపెనీ పర్మిషన్ నీ రద్దుచేసి ప్రజలను రైతులను కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, సి పి యు ఐ సి ఆర్ ఎం చామకూరి నర్సయ్య, దళిత మహాసభ రాష్ట్ర నాయకుడు వెంకట్ యాదవ్, సిపిఐ ఎం ఎల్ రాంచంద్రన్ బాలస్వామి,ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకట్ రెడ్డి,పోరడ్ల దశరధ, బొల్లె వెంకన్న, ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి నజీర్, పిడిఎస్ యు డివిజన్ కార్యదర్శి భరత్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ యాప్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



పేదవారి సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్‌ను ఆయన కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పీ సీఈఓ శోభారాణి, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన లబ్ధిదారులకు రూ.5 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు అయ్యేలా చూడాలన్నారు. లబ్దిదారులకు ప్రాధా న్యతాపరంగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణాలు, గ్రామాల, వార్డులలో గ్రామసభలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూటీ ఈఐఈ నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ శ్రీరాములు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.